ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 28-06-2025 పేజీలు : 7



రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

# ఎమ్మెల్యే, మేయర్

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలకు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ్ల ప్రతినిధి: జూన్ 27, (ప్రజా జ్యోతి): పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి 31 వ డివిజన్ హంటర్ రోడ్డులో వాసవి కాలనీ, గాయత్రి కాలనీ లలో రూ.88.73 లక్షలతో నూతన అంతర్గత రోడ్లు నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేశారు.

బయ్యారం, జూన్ 27. ప్రజా జ్యోతిః మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది.దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి.2005 సంవత్సరంలో పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు.అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో డోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు.

# అక్రమణకు గురిఅవుతున్న బయ్యారం అడవులు

**- పోడు పేరుతో...రిజర్వ్ ఫారెస్ట్‌లో సాగు - మౌనంలో ఫారెస్ట్ అధికారులు**

5 లో..





# అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

- అప్పుడు అక్రమ కట్టడాలను కూల్చిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్..!
- కమిషన్లకు కక్కుర్తి పడే నాయకుడిని కాను
- జయంత్ లాల్ .

7 లో..

# నెక్కొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల భారం

- మేస్త్రీల డిమాండ్, కంకర ఇసుక ఇటుక ధరల పెంపుతో లబ్ధిదారుల ఆందోళన
- శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఇందిరా లబ్ధి దారులకు

ముడి సరుకులు సరసమైన ధరలకు అందించాలి

4 లో..



# ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏ.ఎన్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి
- గిరిజన గ్రామపంచాయతీలను విస్మరించిన ప్రభుత్వం
- బర్లగూడెం గిరిజన గ్రామపంచాయతీకి ఇళ్ల కేటాయింపుల్లో అన్యాయం జరిగింది
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కిన ప్రభుత్వం
- గిరిజన గ్రామపంచాయతీలకు ఇల్లు కేటాయించక పోతే ఉద్యమిస్తాం



**వెంకటాపురం,జూన్ 27 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిరు పేదలకు చోటులేదని ఆదివాసీ నవనిర్మాణసేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో భారీ అవతవకలు జరిగినట్లు నర్సింహా మూర్తి శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.బర్లగూడెం గ్రామపంచాయతీలో వంద శాతం ఆదివాసీలు ఉన్నప్పటికీ కేవలం మూడు ఇళ్ళు మాత్రమే కేటాయించడం వెనుక కాంగ్రెస్ పార్టీ కుట్ర దాగి ఉందన్నారు.గిరిజన గ్రామపంచాయతీలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకంత వివక్షతచూపి స్తున్నారని ప్రశ్నించారు. నూగూరు,తిప్పాపురం గిరిజన గ్రామపంచాయతీలకు ఇందిరమ్మ ఇళ్ళు ఒక్కటి కూడా కేటాయించక పోవడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివాసీలు అడగలేరనే ఈ విధంగా వ్యవహరిస్తున్నారా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు.గత ప్రభుత్వ పెత్తందారి విధానాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకు దారదత్తం చేశారా..అని నిలదీశారు.అసలైన పేదలకు ఇళ్ల కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగినట్లు ఆయన తెలిపారు.గిరిజన చట్టాలకు వ్యతిరేఖంగా వలస గిరిజనేతరులకు ఇళ్ల కేటాయింపులు చేయడం పట్ల ఆయన కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అధికారుల చేత పలుమార్లు గ్రామాల్లో సర్వేలు నిర్వహించి,కేటాయింపులు మాత్రం కాంగ్రెస్ కార్యకర్తలకు చేశారని మండిపడ్డారు.గ్రామపంచాతీ ల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో ఇందిరమ్మ కమిటీలు వేసి పేసా చట్టాన్ని ఉల్లంఘించార అన్నారు.రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ పేరా 5(19)ప్రకారం వలస గిరిజనేతరులకు గిరిజన ప్రాంతంలో ఇల్లు కేటాయించడం రాజ్యాంగ వ్యతిరేఖ చర్య అన్నారు.ఆదివాసీలు ఏజెన్సీలో ఎవరిహక్కులను కాలరాయడం లేదన్నారు.సామాజిక వర్గాల వారీగా రాజ్యాంగ బద్దంగా ఎవరి వాటాలు వారికే విభజించ బద్దాయని వివరించారు.గిరిజన ప్రాంతంలో గిరిజన ఉప ప్రణాళిక నిధులను వలస గిరిజనేతరులకు ఖర్చుచేయడం సరికాదన్నారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని అన్నారు.ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దు చేసి పేసా కమిటీల ద్వారా గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులనుగుర్తించాలని అన్నారు.బర్లగూడెం,తిప్పాపురం,నూగూరు గిరిజన గ్రామపంచాయతీలకు తక్షణమే ఇళ్ల కేటాయింపులు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మిగతా గ్రామపంచాయతీల్లో ముప్పై, నలభై ఇల్లు కేటాయించినట్లు తెలిపారు.షెడ్యూల్ చట్టాలను ఉల్లంఘించి,గిరిజన ఉప ప్రణాళిక నిధులను దుర్వినియోగం చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై న్యాయస్థానంలో త్వరలోనే కేసు వేయనున్నట్లు ఆయన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు.

# పాఖాల వాగు లెవెల్ బ్రిడ్జి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట జూన్27( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మరియు ఖానాపురం మండలం రంగాపురం గ్రామాల మధ్య వాగు బ్రిడ్జి పనులను రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పాకాల వాగు ఆయకట్టు రైతుల కోరిక నెరవేరుస్తూ శుక్రవారం నాడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట, రంగాపురం మధ్య పాకాల వాగు బ్రిడ్జి నిర్మాణానికి టెంకాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బండి పద్మ, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, సిద్దన రమేష్, తప్పేట రమేష్, నన్నె బోయిన రమేష్ యాదవ్, మజ్జిగ రాంబాబు, చెవ్వ వెంకటేశ్వర్లు, మంద యాకయ్య గౌడ్, ఆవుల రాములు, మాజీ ఎంపీటీసీ ఈరియ నాయక్, ధన్సింగ్, కత్తి కిరణ్,కుండే కుమారస్వామి, బండి హరీష్, మాధవరెడ్డి, జోరు వీరయ్య, మెంతుల రమేష్, లక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**మండల పరిషత్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ఆందోళన**



**భీమదేవరపల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి):** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి సన్నిహితులకే కేటాయిస్తున్నారని ఆరోపించారు. అధికారులను వదిలి ఇందిరమ్మ కమిటీలకు ఎలా అప్పగిస్తారని ఎంపీడీఓ పలుసార్లు మందలించిన గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పేర్లు ఇస్తే నేను, కలెక్టర్ శాంక్షన్ చేస్తాం అని గత నెల రోజులుగా బీజేపీ నాయకులు అడిగిన వ్యంగంగా మాట్లాడుతూ స్పందించడం జరిగింది. దానితో బీజేపీ నాయకులు ఎంపీడీఓ వెంటనే సస్పెండ్ చెయ్యాలి అని డిమాండ్ చేస్తూ నినాదాలు చెయ్యడం జరిగింది. ఎంపీడీఓ ను ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో వీరేశం కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, నాయకులు గుండెల్ని సదానందం, దొంగల వేణు, అంబీరు కవిత, బొజ్జపురి పృథ్వీరాజ్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,దొంగల రాణా ప్రతాప్, సాయి వంశీ, మహేష్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్,బండారి కరుణాకర్, సింగం రాజేందర్, బైక్ ని అఖిల్, గద్ద రాజేందర్, రచ్చ జ్ఞానేశ్వర్, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# 3 మడలాల కన్వీనర్ గా పుల్లరవితేజ



**చిట్యాల( ప్రజా జ్యోతి) జూన్ 27:** చిట్యాల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టి యు డబ్ల్యు జె ఐ జెయు చిట్యాల టేకుమట్ల మొగుళ్ళపల్లి మూడు మండలాల కన్వీనర్గా పుల్ల రవితేజను (ఆర్ బి న్యూస్ )నియమించినట్లు జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతల శ్యామ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తున్న రవితేజ ను నియమిస్తున్నట్లు తెలిపారు జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం ఎన్నికైన రవితేజ (చిరు)ను అభినందించారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు ఐజేయు జిల్లా నాయకులు కాట్రేవుల ఐలన్న ప్రెస్ క్లబ్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ బుర్ర రమేష్ గుర్రపు రాజమౌళి సరిగోమ్ముల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వర్తక, వ్యాపారస్థులు వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ సుష్మ...**



**పరకాల జూన్ 27 (ప్రజా జ్యోతి) :** పరకాల పురపాలక సంఘం పరిధిలో ఉన్న వర్తక వ్యాపారస్తులు వ్యాపార లైసెన్సు తీసుకోవాలని పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ తెలియజేశారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయం నందు వర్తక వ్యాపారస్తులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రతి వర్తక వ్యాపారం చేసే ఆయా షాపుల యజమానులు తప్పని సరిగా వ్యాపార లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ నిబంధనల ప్రకారం వివిధ వ్యాపారాలకు అనుగుణంగా వ్యాపార సముదాయ కొలతలను బట్టి ఫీజు ఆన్లైన్ లో చెల్లించవలసి ఉంటుందని గత సంవత్సరం బకాయిలు కూడా చెల్లించాలని వ్యాపార లైసెన్సు తప్పనిసరి పొందాలని లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సుష్మ వర్తక వ్యాపారస్తులకు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య**



**పాలకుర్తి, జూన్ 27/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఇటీవల మృతి చెందిన ఎడవెల్లి సోమ మల్లయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని ఎమ్మెల్యే అశోసిని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ్మల్లయ్య శుక్రవారం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు..ఈ కార్యక్రమంలో మృతుడి భార్య ఎల్లమ్మ , కుమారుడు కుమార స్వామి, మనవడు కమల్ హాసన్, కూతుళ్ళు , మనవళ్ళు, మనవరాళ్ళు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు (రిటైర్డ్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహజన్, కమ్మగాని నాగయ్య, భైరు భార్గవ్, ఎం.డి సలీం, పన్నీరు వెంకన్న, మామిండ్ల యాకయ్య, గుడ్ల వెంకన్న, బొమ్మిశెట్టి ఎల్లేష్, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమణకు గురిఅవుతున్న బయ్యారం అడవులు

**-పోడు పేరుతో...రిజర్వ్ ఫారెస్ట్ లో సాగు**

**-మౌనంలో ఫారెస్ట్ అధికారులు**





**బయ్యారం, జూన్ 27. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని రిజర్వ్ ఫారెస్ట్ పోడు సాగుతో రోజు రోజుకు రిజర్వ్ ఫారెస్ట్ తరిగిపోతోంది. దీంతో పర్యావరణానికి పెను ముప్పుగా వాటిల్లుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.ఒకప్పుడు బయ్యారం చుట్టుపక్కల దట్టమైన అడవి ప్రాంతం గుట్టలతో నిండి ఉండేది.దీనితో వర్షాలు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వచ్చి పంటలు బాగా పండేవి.2005 సంవత్సరంలో పోడు పట్టాల చట్టం రావడంతో ఇదే అదునుగా భావించి రిజర్వ్ ఫారెస్ట్ లో కొంతమంది పోడు పేరుతో అటవీ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు.అనంతర పరిణామాలలో సుమారుగా 2016 వరకు 9,000 మందికి పోడు సాగుదారులకు పోడు పట్టాలు గత ప్రభుత్వాలు మంజూరు చేయడం జరిగింది. నేటికీ పోడు పేరుతో గుట్టలపై ఉన్న రిజర్వ్ ఫారెస్ట్ లో డోజర్ బండ్లతో అడవిని శుభ్రం చేసి సాగుకు ఆమోదయోగ్యంగా పలువురు మలుచుకుంటున్నారు.పోడు సాగు నియంత్రణకు అటవీ అధికారులు ట్రెంచ్ ఏర్పాటు చేసిన కానీ హద్దులు దాటి అటవీలోనికి ప్రవేశించి పోడు పేరుతో అడవి ప్రాంతాన్ని పలువురు తమ రాజకీయ అండదండలతో సాగు చేస్తున్నారు.పోడు పేరుతో ఏజెన్సీ గ్రామాలలో ఒక్కొక్క కుటుంబానికి 50 నుండి 60 ఎకరాలు ఉన్నదంటే ఒకసారి మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు.సాగు భూములు లేనివారు సాగు చేసుకుంటే తప్పేమి కాదు,కానీ దానికి విరుద్ధంగా అటవీ అధికారుల నిర్లక్ష్యంతో రిజర్వ్ ఫారెస్ట్ రోజురోజుకు తరిగిపోతుంది.అదేవిధంగా రిజర్వ్ ఫారెస్ట్ లో ట్రెంచ్ లు గుట్టల పైకి పరుగులు పెడుతూ ఉన్నాయి. ఒకసారి ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ హద్దుగా ట్రెంచ్ నిర్మాణం చేసినా, ట్రెంచ్ హద్దులు దాటి పోడు సాగు చేస్తున్నారు.అడవి పోడుగా మార్చే వారిని అడ్డుకోవలసిన ఫారెస్ట్ అధికారులు మీనామేషాలు లెక్కించడం వెనుకఆంతర్యంఏమిటనిపలువురుప్రశ్నిస్తున్నారు.మండలంలోఈ తంతుకాచనపల్లిబండ్లకుంట,గౌరారం,మోట్లతిమ్మాపురం,కొత్తపేట,ధర్మాపురం,వినోభనగరం,బయ్యారం,కంబాలపల్లి,మిర్యాలపెంట,సాంభతండ,నారాయణ పురం, తీత్రి తండ, మొట్ల తండ తదితర రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దు ప్రాంతాలలో ట్రెంజ్ హద్దులను దాటి పోడు సాగు ఏదేచ్ఛగా కొనసాగుతుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి పోడు నియంత్రణ చేయకుంటే,రాబోయే రోజుల్లో చూడటానికి కూడా ఫారెస్ట్ మిగలదేమో అని సందేహాలు నెలకొన్నాయి.ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి గుట్టల మీద అడవులను నరికి పోడు చెయ్యకుండా అడ్డుకొని అడవి రక్షించాలని పలువురు కోరుకుంటున్నారు.



# ఎల్కతుర్తి ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా

**-అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి-ఎంపీడీవో విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేసిన**

**-బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్.**





**ఎల్కతుర్తి జూన్ 27 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మస్కూరి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.అర్హులైన పేదలకు ఇల్లు ఇవ్వకుండా కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇల్లు ఇవ్వడం చాలా బాధాకరమని ఇవి ఇందిరమ్మ ఇండ్ల లేక కాంగ్రెస్ వాళ్ళ ఇండ్ల కేవలం కాంగ్రెస్ కార్యకర్త నాయకులకి ఇల్లు ఇవ్వాలనుకున్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లను పేరు పెట్టడం ఎందుకు మేము పథకాల అందిస్తున్నామని చెప్పుకోవడం ఎందుకు ఇందిరమ్మ ఇండ్లలో కేంద్రం వాటా ఎంత ఉంది రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత ఉంది కనీసం చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంది 2,65,000 వేల రూపాయలు ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం ద్వారా లబ్ధిదారునికి చేకూరుతుంది మిగతా 2,35,000 రూ..రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కేవలం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకే కాకుండా ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని రెండో విడత ఇందిరమ్మ ఇళ్లలోనైనా అవకతవకలు జరగకుండా నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగేలా ఇల్లు చేకూర్చాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. తదనంతరం స్థానిక ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముప్పే వెంకటేష్ యాదవ్ , పల్లెపాటి మధుకర్ రావు, చిదురాల వెంకటేష్, మాజీ సర్పంచ్ బూరుగుల రామారావు,శ్యామల సురేష్ రెడ్డి, పెరుగు మధు,రావుల సంపత్ నాంపల్లి అశోక్, కోడెం రమేష్, పుట్ట కనకయ్య, అల్లి కుమార్, వంగ రమేష్,ఠాకూర్ శామ్ సింగ్, సల్వాల కిరణ్, చిదరం రాకేష్,కృష్ణంరాజు వేల్పుల శ్రీనివాస్,పోలు కోటి, పోలు నరేష్,విద్యాసాగర్, రగోత్తం రెడ్డి,బొక్కలపాటి కుమార్,గణేష్ శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి,సుకునే సుధాకర్ రావు,మంతుర్తి తిరుపతి,పోలు శివసేన తదితరులు పాల్గొన్నారు.

## దేవుని వాక్యం ప్రకారం మనం జీవించాలి

**దేవన్నపేటలో యేసు తిరు హృదయ దేవాలయ పండుగ**



**హసన్ పర్తి, జూన్-27(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలంలోని దేవన్నపేట గ్రామంలో యేసు తిరు హృదయ దేవాలయ పండుగ ఘనంగా జరిగింది. వడ్డేపల్లి విచారణకు చెందిన ఈ ఆలయ విచారణ గురువు ఫాదర్ గంగారపు నవీన్ అధ్యక్షత వహించారు. ఈ పండుగ కార్యక్రమానికి వరంగల్ పీఠ పాలనాధికారి దుగ్గంపూడి విజయపల్ రెడ్డి హాజరయ్యారు. ఈ పాలనాధికారికి మహిళలు హారతులు ఇచ్చి కోలాటంతో బ్యాండ్,భాజాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాలనాధికారి ప్రత్యేక ప్రార్థనలు చేసి పూజ సమర్పించారు. అప్పటి విచారణ గురువు ఈ గ్రామ ఆలయానికి యేసు తిరు హృదయ అను మంచి పేరు పెట్టారన్నారు. దేవుడు ప్రేమ స్వరూపుడని మనలను నిత్యము ప్రేమించే దేవుడని ఖండించే వాడు కాదని దేవుని వాక్యం ప్రకారం మనం జీవించాలని బోధించారు. ఈ పండుగ పూజ లో దేవన్నపేట సంఘ ఉపదేశి, మరియు సంఘా పెద్దలు, ఇతర గ్రామాల సంఘ పెద్దలు గురువులు, కన్యాస్త్రీలు, విశ్వాసులు, యువతీ యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా అంగన్వాడీల సమ్మె నోటీసు



**జనగామ (కొడకండ్ల) జూన్ 27 (ప్రజాజ్యోతి) :** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9 వ తారీఖున నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా సిఐటియు తరపున సీఐటియు ప్రాజెక్టు అధ్యక్షురాలు అంగన్వాడీ టీచర్ ఎండి మహమూద ఆధ్వర్యంలో అంగన్వాడీలు శుక్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో యుడిసి శరత్ కు పలు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఈసీసీఈ డే కార్యక్రమం



**జనగామ (కొడకండ్ల) జూన్ 27 (ప్రజాజ్యోతి) :** మండలంలోని రామవరం గ్రామంలో 04వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి టీచర్ బాల్నె రేణుకాదేవి ఈసిసిఈ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన బెంబరి అమ్ములు అంగన్వాడి విద్యార్థులకు పలకలను డొనేషన్ గా అమ్ము చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, తల్లులు, పాల్గొన్నారు.

# కోట గుళ్ళలో గణపురం ఎంపీడీవో దంపతుల పూజలు



గణపురం ప్రజాజ్యోతి జూన్ 27:

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని గణపురం ఎంపీడీవో ఎల్ ,భాస్కర్, అనసూయ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి, పూజలు నిర్వహించారు. కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గణేష్ అన్నకు వృద్ధుల ఘన నివాళి

**టేకుమట్ల జూన్ 27 ప్రజాజ్యోతి న్యూస్ :** నాడు మమ్మలిని కాపాడినావు కాదే అన్న అంటూ బోరున విలపించిన వృద్ధ దంపతులు.మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి అలియాస్ (గణేష్,ఉదయ్)చిత్రపటానికి ఓ వృద్ధ దంపతులు ఘనంగా నివాళులర్పించారు. టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన వీరవేణ లక్ష్మీ ఓదెలు దంపతులను 30 ఏళ్ల క్రితం తమ పాలివారు బెదిరింపులకు గురి చేస్తూ,కొట్టడంతో పాటు చంపేస్తాం అని బెదిరించడంతో గణేష్ అన్న దలంకు విషయం తెలియడంతో,ఇద్దరు దెల సభ్యులు వచ్చి లక్ష్మీ ఓదెలు జోలికి రావద్దని తీవ్రంగా హెచ్చరించారు.దీంతో ఆ దంపతులు ఇద్దరు తమ ప్రాణాలకు రక్షణ కల్పించిన అన్నలపై ఎంతో మక్కువ



పెంచుకున్నారు.ఈ క్రమంలో గణేష్ అన్న మరణ వార్త విని తీవ్ర దుఃఖంతో వృద్ధ దంపతులు,శుక్రవారం వెలిశాలలో గణేష్ అన్న ఇంటికి వచ్చి గణేష్ సోదరుడు అశోక్ తో కలిసి గణేష్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.అశోక్ తో తమకు జరిగిన న్యాయం గురించి చెప్పుకుంటూతీవ్ర మనోవేదనతో కంటతడి పెట్టుకున్నారు. 30 ఏళ్ల నాటి సహాయం మర్చిపోకుండా పనులువదిలేసుకుని వచ్చి గణేష్ అన్న చిత్రపటానికి నివాళులర్పించడం పట్ల ఆ వృద్ధ దంపతులను చూసిన పలువురు భావోద్వేగానికి గురయ్యారు.

# ఆర్గనైజింగ్ క్రైమ్స్ పై దృష్టి

**వరంగల్ సి పి సన్ ప్రీత్ సింగ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 27, (ప్రజా జ్యోతి):** ఆర్గనైజింగ్ క్రైమ్స్ కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితి వదలొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ టాస్క్ ఫోర్స్ పోలీసులను ఆదేశించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ శు క్రవారం టాస్క్ ఫోర్స్ కార్యాలయాన్ని తొలి సారిగా సందర్శించారు.

టాస్క్ ఫోర్స్ కార్యాలయమునకు చేరుకున్న సీపీకి టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటికి వరకు ఎలాంటి నేరగాళ్ళ పట్టుకున్నారు మొదలైన వివరాలను పోలీస్ కమిషనర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ చట్టావ్యతిరేక చర్యలకు పాల్పడే వ్యక్తుల సమాచారం కోసం బలమైన ఇన్ఫార్మర్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవడంతో పాటు క్షేత్ర స్థాయిలో సమాచారాన్ని సేకరించాలని. టాస్క్ ఫోర్స్ లో క్వాలిటీ వర్క్ కావాలని, నేరానికి సంబందించి మూలలకు వెళ్ళి నేరస్తులను పట్టుకోవాలని, తప్పుడు చర్యలకు పాల్పడితే టాస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడుతామని నేరస్తులకు భయం కలిగిస్తూనే ప్రజలకు టాస్క్ ఫోర్స్ పోలీసులపై నమ్మకం, గౌరవాన్ని పెంపొందించాలని, అలాగే టాస్క్ ఫోర్స్ కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో వ్యవహరించవద్దని అలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

## రోడ్డురోలర్‌తో 243 బైక్ సైలెన్సర్లు ధ్వంసం

**కరీంనగర్ క్రైం,జూన్ 27,ప్రజాజ్యోతి:** ప్రజలను రణ గొణ ధ్వనులతో ఇబ్బందులకు గురిచేస్తున్న బైక్ సైలెన్సర్లపై కరీంనగర్ పోలీసులు ఉక్కు పాదం మోపారు,మోటార్ సైకిల్ సైలెన్సర్లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి శుక్రవారం పోలీస్ కమీషనర్ సమక్షంలో రోడ్డు రోలర్ తో 243 సైలెన్సర్లను ధ్వంసం చేశారు,అనంతరం కమీషనర్ గౌష్ ఆలం కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షిత కస్టడీలోకి తీసుకోవడం, కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమానాలు, శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు.అంతేకాకుండా, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈ-చలాన్‌లు విధించడం వంటి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ కరిముల్లాఖాన్, సిబ్బంది పాల్గొన్నారు,

## తెలంగాణ ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిది

**ఓపెన్ స్కూల్ తెలంగాణ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి**

**పాలకుర్తి జూన్27/ ప్రజా జ్యోతి /** తెలంగాణ ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ఓ వరం లాంటిదని ఓపెన్ స్కూల్ తెలంగాణ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన అనంతరం



ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జైంట్ డైరెక్టర్ సోమిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ మండలం లో పదవ తరగతి లోపు,డ్రాపౌట్ విద్యార్థులు లను ఓపెన్ పదవితరగతిలో, పదవితరగతి పాసై ఇంటర్ డ్రాపౌట్ విద్యార్థులను ఓపెన్ ఇంటర్లో అడ్మిషన్స్ చేయించాలని, డ్రాపౌట్ లేకుండా చూడాలని తెలిపారు.. అక్షరాస్యులను చేసే బాధ్యత మనందరి పై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లోస్టేట్ గర్ల్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నితిన్, అడల్ట్ ఎడ్యుకేషన్ ఏ పీ ఓ విజయ్ కుమార్ రెడ్డి, టాస్ కో ఆర్డినేటర్ శంకర్రావు, అసి స్టెంట్ కో ఆర్డినేటర్ రవి, ఉపాధ్యాయులు ఒరుగంటి రమేష్, అశోక్, బలరాం, నరసింహమూర్తి, వెంకటయ్య, మాలతి, మరియా జత్యత, మెహర్ నిసా బేగం,అన్నపూర్ణ, సుమత, జయశ్రీ, మధు, రామకృష్ణ పాల్గొన్నారు.

## వన మహోత్సవానికి సిద్ధం చేయండి

**- మేయర్ గుండు సుధారాణి**

**- ఉద్యానవన విభాగ అధికారులతో సమీక్షించిన మేయర్**



**వరంగల్ సిటీ, జూన్ 27(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో నిర్వహించే వనమహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మేయర్స్ ఛాంబర్ లో ఉద్యానవనాల విభాగం అధికారులతో వన మహోత్సవంలో మొక్కలను సిద్ధం చేయడంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వచ్చే వనమహోత్సవంలో బల్దియా పరిధిలో 15.50 లక్షల మొక్కలు నాటి లక్ష్యాన్ని సాధించుటకు ఉన్న 12 పలు రకాలైన మొక్కలతో పాటు చామంతి, గులాబీ పండ్ల మొక్కలు,హెూం స్టేడ్ మొక్కలను కూడా పెంచేలా చర్యలు తీసుకోవాలని, అందుకు కావలసిన టెండర్ ప్రక్రియ త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాల అమలులో భాగంగా నియోజకవర్గాలలోపార్కులను గుర్తించాలన్నారు. బల్దియా పరిధిలోని నియోజకవర్గానికి రెండు ప్రాంతాలలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు గుర్తించాలన్నారు. అదేవిధంగా నాగమయ్య కుంట ప్రాంతాన్ని ఫెన్సింగ్ చేసి వివిధ రకాల మొక్కలతో అలంకారంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో ఉద్యానవన అధికారులు రమేష్ , లక్ష్మారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి జూన్ 27:**భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం కర్కపల్లి గ్రామవాసి,బీఆర్ఎస్ నాయకులు కెటిఆర్ సేన జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి వాళ్ళ మామయ్య ఒద్దుల రామ్ రెడ్డి ట్రాక్టర్ బోల్తాపడి మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులతో మాట్లాడడం జరిగింది వారి వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్ర వెంకటరమణ రెడ్డి ముఖ్య అనుచరుడు పిన్నింటి శ్రీనివాస రావు కెటీఆర్ సేన భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పిన్నింటి మణిదీప్ రావు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దేవేందర్ ,టేకుమట్ల కెటీఆర్ సేన మండల్ అధ్యక్షులు రాకేష్ ,వినయ్,అశోక్ తదితరులు పాల్గున్నారు.

# అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?

**అప్పుడు అక్రమ కట్టడాలను కూల్చిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్..!**

**కమిషన్లకు కక్కుర్తి పడే నాయకుడిని కాను.. జయంత్ లాల్ .**




**పరకాల, జూన్ 27, (ప్రజా జ్యోతి):** బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో స్థానిక బీజేపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బీజేపీ నాయకుడు జయంత్ లాల్ పై నిన్న పెట్టిన అక్రమకేసు పై భాధితులు సూర విజయ రాజయ్య దంపతులు ఇరువురు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21వార్డు కౌన్సిలర్ జయంత్ లాల్ మాట్లాడుతూ పరకాల పట్టణానికి చెందిన సూర రాజయ్య (10వ వార్డ్)గత రెండేళ్ల తన ఇంటి స్థలంలో కొంత ఆక్రమణకు గురైందంటూ తన భూమిలో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారంటు ఆవేదనతో పలు మార్లు మున్సిపల్ అధికారులకు, కలెక్టర్ కి వినతి పత్రాలతో తన గోడు వెళ్ళబోసుకున్న ఫలితం దక్కక పోవడంతో స్థానిక మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ ని కలవగా దిని పై జరిగిన అన్యాయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిని కలిసి పై విషయం పై వివరించిన వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులను ఆక్రమ కూడా గోడను కూల్చివేయాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. అప్పటి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుష్మ పోలీస్ ప్రొటెక్షన్ తీసుకొని అక్కడి అక్రమ కట్టడాలను గోడను కూల్చడం జరిగింది.గత కొద్దిరోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ కమిషనర్ గా భాద్యతలు తీసుకున్న రెండు రోజులకే అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడం గమనార్హం.. ఇదే అంశం పై మున్సిపల్ కమిషనర్ సుష్మను అడుగగా పరకాల ప్రాంతంలో నాలాలపై, కల్వర్టులపై నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను ప్రశ్నించ్చినందుకు నాపై లేనిపోని నిందలు వేస్తూ బీజేపీ పార్టీని, పార్టీ ఉనికిని దెబ్బతీయాలనే దురుద్దేశంతో అక్రమ కేసులు పెట్టి నన్ను దోషిగా చూపించాలానే కుట్ర పన్నారని మాజీ కౌన్సిలర్ జయంత్ లాల్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా..కాళీ ప్రసాద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ పై అక్రమ కేసులు పెట్టినందుకు అనేక సందర్భాలలో మా కౌన్సిలర్ను ఇబ్బందులకు గురి చేసినందుకు కాంగ్రెస్ నాయకులపై అధికారులపై ఆయన స్పందిస్తూ మీరు ఎలాంటి అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరఫున పోరాడటానికి మా కార్యకర్తలు నాయకులు ఎప్పుడూ ముందుంటారని తెలిపారు. రాజకీయంగా మాజీ కౌన్సిలర్ ను అనగదొక్కాలని చూస్తుంటే బిజెపి పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నిన్న బీజేపీ నాయకుడిపై పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలని కోరారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పరకాల మున్సిపాలిటీలో అత్యధిక సీట్లు బిజెపి పార్టీ కైవసం చేసుకొని కాషాయం జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్స్ కొలనుపాక భద్రయ్య , బెజ్జంకి పూర్ణాచారి, బాసాని సోమరాజు, ఎర్ర రామన్న, మేకల రాజవీరు, కానుగుల గోపినాథ్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్త గుండెబోయిన నర్సయ్య, వెనిశెట్టి శారద, గణేష్, నరేష్, మరాఠి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, మేయర్

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలకు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 27, (ప్రజా జ్యోతి):** పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి 31 వ డివిజన్ హంటర్ రోడ్డులో వాసవి కాలనీ మరియు గాయత్రి కాలనీ లలో రూ.88.73 లక్షలతో నూతన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు. శంకుస్థాపన చేశారు. తొలుత ఎస్సీ కాలనీలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో అభివృద్ధికి నోచుకోని అన్ని ప్రాంతాలను యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. గతంలో కూడా ఎన్నికల ముందు, ఎన్నికల తరువాత పర్యటించిన క్రమంలో నా దృష్టికి వచ్చిన అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ,విద్యుత్తు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికార యంత్రాంగం కలిసికట్టుగా ముందుకు వెళ్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు సకాలంలో పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అట్టడుగు వర్గాలకు అండగా ఉండాలని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సురేందర్, నాయకులు సత్తు రమేష్, కృష్ణ, తాళ్లపల్లి రాజు, బింగి రమేష్ యాదవ్, మామిండ్ల సురేష్, మునిసిపల్ అధికారులు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ మహేందర్ మృతికి "టిడబ్ల్యూజెఎఫ్" సంతాపం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 27, (ప్రజా జ్యోతి):**



మొన్నటికి మొన్న దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం జర్నలిస్టు సమూహాన్ని శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ తోపాటు హనుమకొండ జిల్లా అధ్యక్షులు టీవీ రాజు, ప్రధాన కార్యదర్శి అంతడుపుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దామెర రాజేందర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు జర్నలిస్టు సమూహతో పాటు ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలకు సుపరిచితుడిగా ఉన్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్. తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి టిడబ్ల్యూజెఎఫ్ సంతాపం ప్రకటిస్తు, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## రోడ్డు పనులను అడ్డుకున్న రైతులు

**కోనరావుపేట:జూన్.27(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం మంగళపల్లిలో రైతులు రోడ్డు పనులను అడ్డుకున్నారు.సుద్దాల క్రాస్ రోడ్డు నుండి మంగళపల్లి వరకు చేపట్టిన తారు రోడ్డు పనుల్లో భాగంగా చేపట్టిన కల్వర్టు పనులను మంగళపల్లి రైతులు అడ్డుకున్నారు.సుద్దాల, మంగళపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు ను తొలగించి గతంలో కంటే భారీగా లోతులో భారీ పైపులను వేయడం వల్ల తమ పంట పొలాలు కొట్టుకుపోతాయని రైతులు వాపోయారు.గతంలో ఉన్న కల్వర్టు వల్ల భారీ వర్షాలతో తమ పంటలు నష్టపోయామని మరింత లోతులో భారీ పైపులను వేయడం వల్ల తమ పంటలు చేతికి రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న కల్వర్టు మాదిరిగా నిర్మిస్తే వర్షాకాలంలో వరద నీరు మంగళపల్లి బతుకమ్మ కుంట నుండి మారుపాక చెరువులోకి వెళ్తాయని అన్నారు. అలా కాకుండా కాంట్రాక్టర్ కల్వర్టు పనులతో సుమారు 40 ఎకరాల్లో పంటలు నీళ్లలో కొట్టుకపోతాయని రైతులు వాపోయారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి రైతులకు నష్టం జరగకుండా కల్వర్టు పనులను చేపట్టాలని కోరారు.

## వికాస తరంగిణి ఆధ్వర్యంలో నేడు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం



**జమ్మికుంట, జూన్ 27 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలోని వెంకటాద్రి నగర్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వికాస తరంగిణి వారు చిన్నపిల్లలకు స్వర్ణమృత ప్రాసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఒక పట్టణంలో తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ స్వామి వారి మంగళ శాసనములతో వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచితంగా ఆరు నెలల వయస్సు ఉన్న పిల్లల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు నేడు ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలతోపాటు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకొని మీ పిల్లలను దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు బంధువులు వినియోగించుకోవాలని వారు సూచించారు. ఏమైనా సమాచారం కొరకు ఎదులాపురం వెంకటేష్, సమ్మయ్య వారి సెల్ నెంబర్ 7893426429,9959974129 నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.